ప్రజావాణికి 38 దరఖాస్తులు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ సంతోష్

- గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, మార్చి 24 : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 38దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను నిర్లక్ష్యం చేస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫిర్యాదులను ఆయా శాఖలకు పంపుతామని, వారు క్షేత్ర స్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావు, ఆర్డీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జవాబుదారీగా పనిచేయాలి

- ఎస్సీ శ్రీనివాసరావు

గద్వాల అర్బన్, మార్చి 24 : ప్రజలకు జవాబుదారిగా పోలీసులు పనిచేయాలని గద్వాల ఎస్సీ తోట శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ప్రజావాణి ఫిర్యాదులను ఆయన తన కార్యాలయంలో స్వీకరించారు. ఆయా మండలాల ఎస్సైలతో మాట్లాడి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి వివరాలు సేకరించి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీ మొగిలయ్య, సీఐలు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి సాధించాలి

- జిల్లా న్యాయసేవా ధికార సంస్థ కార్యదర్శి కవి తాదేవి

మహిళలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కవితాదేవి

గద్వాల అర్బన్, మార్చి 24 : మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేసి ఆర్థికంగా ఎదగాలని జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ కార్యదర్శి గంటా కవి తాదేవి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. పొదుపు సంఘాలు ఇచ్చే రుణాలు, సుస్థిర మైన జీవన భృతి పొందే సాధనంగా ఎంచుకోవాలని తెలిపారు. డీపీఆర్ నర్సింగరావు పాల్గొన్నారు.

సాగునీరు అందించలేని అసమర్థ ప్రభుత్వం

కురుమూర్తిరాయ లిఫ్టును పరిశీలిస్తున్న మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య, నాయకులు

మదనాపురం, మార్చి 24 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు శాపంగా మారిందని, పంటలకు సాగునీరు అందించలేని అసమర్థ పాలన సాగిస్తున్నదని మాజీ జెడ్పీ టీసీ కృష్ణయ్య అన్నారు. సోమవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి కొత్తపల్లి సమీపంలోని కురుమూర్తిరాయ ఎత్తి పోతల పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుష్కలంగా వర్షాలు కురిసినా ఒడిసి పట్టుకోవాలనే ధ్యాస ప్రభుత్వానికి లేకపోవడంతో రైతులు కష్టాలు అనుభవించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వరి పంటకు మరో నెలరోజులు తడి అందించాల్సి ఉండగా, రామన్‌పాడు జలాశయంలో రోజురోజుకు నీరు అడుగంటుం తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి సాగునీరు అందిస్తామని ప్రగల్భాలు పలికిన ఎమ్మెల్యే, మంత్రి ఫేస్-2 కాల్వ ద్వారా నీటిని తీసుకొస్తుంటే మౌనం వహించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. రైతులను ఆదుకోవాలని, లేదంటే ప్రజల తరపున పోరాటం చేస్తామన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి, నాయకులు చాంద్‌పాషా, కురుమూర్తి, బాలకృష్ణ, మాసన్న, రమేశ్, రాజ్‌కుమార్, శివశంకర్, కృష్ణ, రాంచందర్, విజయేందర్‌రెడ్డి, భరత్‌రెడ్డి, మనోజ్‌కుమార్, రవికుమార్, ప్రవీణ్, రాము, ఆంజనేయులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పాన్‌గల్, మార్చి 24 : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్యానాయక్ కోరారు. సోమవారం మండలంలోని తెల్లరాళ్లపల్లి తండాలో పంచాయితీ కార్యదర్శి కుర్మన్న అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యానాయక్ మాట్లాడుతూ తండాలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా పారిశుధ్య కార్మికుల పెండింగ్ వేతనాలు, ఈజీఎస్ కూలీల డబ్బులు వెంటనే చెల్లించాలని కోరారు. రూ.13లక్షలు పెండింగ్‌లో ఉన్నాయని, చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం వివిధ సమస్యలపై స్పెషల్ అధికారి రఘురాములుకు వినతిపత్రం అందజేశారు. సమావేశంలో డాక్టర్ తారాసింగ్, అంగన్‌వాడీ, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All

PLOT FOR SALE
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్ కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ॥ 530 Sft. 18-28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఫిర్యాదులు పరిష్కరించాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, మార్చి 24 : ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, యాదయ్యతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణికి మొత్తం 47 ఫిర్యాదులు వచ్చినట్లు చెప్పారు.

పరిశ్రమల స్థాపనతో ప్రగతి..

టీ ఫ్రైడ్ స్కీం కింద ఇన్సెంటివ్స్ మంజూరు, పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా ఇండస్ట్రీస్ విభాగం జనరల్ మేనేజర్ జ్యోతి ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీజీ ఐపాస్‌కు సంబంధించి ఆన్‌లైన్‌లో అప్లికేషన్లు ఏమైనా పెండింగ్‌లో ఉంటే పరిష్కరించాలని సూచించారు. డీఐపీసీలో భాగంగా టీ ఫ్రైడ్ స్కీం కింద ఎస్సీ 6, ఎస్టీ 6, పీహెచ్-1కి సంబంధించి ఇన్సెంటీవ్స్‌ను కలెక్టర్ మంజూరు చేశారు.

సీఎంఆర్ అప్పగించిన మిల్లర్లకే ధాన్యం కేటాయించాలి..

2024-25 వానాకాలం సీజన్‌కు సంబంధించి వందశాతం సీఎంఆర్ ధాన్యం అప్పగించిన మిల్లర్లకు మాత్రమే తదుపరి సీజన్ ధాన్యం కేటాయించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఫుడ్ కార్పొరేషన్ ఇండియా, సివిల్ సప్లయ్ కార్పొరేషన్‌కు మిల్లర్ల నుంచి రావాల్సిన సీఎంఆర్ ధాన్యంపై పౌరసరఫరాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి ఇంకా 59వేల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందని, ఈసారి వందశాతం పూర్తి చేసిన వారికే ధాన్యం కేటాయించుడుతుందన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, పౌరసరఫరాల డీఎం జగన్ తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ చేయాలి..

రేషన్ కార్డుదారులందరికీ ఏప్రిల్ 1వ తేదీ నుంచి సన్నబియ్యం మాత్రమే పంపిణీ చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం సరఫరా అంశంపై సమావేశ మందిరంలో రేషన్ డీలర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.

విగ్రహ ఏర్పాటుకు సహకరించాలి

అమరచింత, మార్చి 24 : మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఛత్రపత్రి శివాజీ విగ్రహ కమిటీ అధ్యక్షుడు వినోద్‌కుమార్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం పట్టణంలోని భక్తమార్కండేయస్వామి ఆలయంలో అన్ని కులసంఘాలు, హిందూ సంఘాల నాయకులు, ఆలయాల కమిటీ నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం

కొత్తకోట, మార్చి 24 : పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్మాణానికి పాలెం మాజీ సర్పంచ్ రాంరెడ్డి కుమారుడు మురళీధర్‌రెడ్డి, సరిత దంపతులు రూ.10లక్షల విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు.

టీవీ, సీలింగ్ ఫ్యాన్ వితరణ

ఖిల్లాఘణపురం, మార్చి 24 : మండల కేంద్రానికి చెందిన సాయినాథ్ పోలీస్‌స్టేషన్‌కు సోమవారం ఫ్యాన్, సీసీ కెమెరాల పర్యవేక్షణ కోసం టీవీని ఎస్సై సురేశ్‌గౌడ్‌కు వితరణ చేశారు. కార్యక్రమంలో బురాన్, శ్రీను, విక్రమ్, శాంతయ్య, గోపాల్, నవీన్, గోపాల్, రామన్‌గౌడ్, వంశీ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి

గోపాల్‌పేట, మార్చి 24 : నూతనంగా ఏర్పాటైన ఏదుల మండలంలో కనీస సౌకర్యాలు కల్పించాలని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ యుగేందర్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రజలతో కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో వసతులు పరిశీలించారు. అదనపు తరగతి గదులు, తాగునీటి సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.

మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి

పాన్‌గల్, మార్చి 24 : మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని సీఐటీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు సుగ్రీవుడు, యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు 9నెలలుగా వేతనాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యల పరిష్కారానికి ఈనెల 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు.

ఎర్రమట్టి తరలింపును అడ్డుకోవాలి

వడ్డేపల్లి, మార్చి 24 : మండలంలో బుడమొర్సు గ్రామంలోని గొల్లగట్టు నుంచి ఐదు రోజులుగా పెద్దెత్తున అక్రమంగా ట్రాక్టర్లతో ఎర్రమన్ను తరలిస్తున్నారని గ్రామస్తులు తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మధ్య దళారులు అక్రమ మైనింగ్‌కు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సమస్యలు వెంటనే పరిష్కరించాలి

గద్వాల టౌన్, మార్చి 24 : జిల్లా కేంద్రంలోని ఎంఎల్ఎల్‌డీ కళాశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఏబీవీపీ నాయకులతో కలిసి కళాశాల ఎదుట నిరసన చేపట్టారు. కనీస వసతులు లేవని తరగతి గదులు పైకప్పులు కూలుతున్నాయని, పాములు వస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆరోపించారు.

ప్రజలకు ప్రభుత్వ పాలన నచ్చడంలేదు

వడ్డేపల్లి, మార్చి 24 : కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ప్రజలకు నచ్చడం లేదని తెలంగాణ రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ జయలక్ష్మి అన్నారు. సోమవారం శాంతినగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చలేదని, రూ.2లక్షల రుణమాఫీ ఇవ్వలేదని పేర్కొన్నారు.

పోలీసు కుటుంబాలకు ఆర్థిక భరోసా

- వనపర్తి ఎస్పీ గిరిధర్

శ్రీనివాసులు కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, మార్చి 24 : భద్రత పథకం ద్వారా పోలీసు కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపుతూ ఆర్థిక భరోసాను కల్పిస్తున్నట్లు ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాసులు కుటుంబానికి పోలీసు భద్రత పథకం నుంచి మంజూరైన రూ.8లక్షల చెక్కును శ్రీనివాసులు భార్య శ్రీలక్ష్మి, కుమార్తె సాహితీ, వారి కుటుంబాల సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తున్నదని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ధి సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని చెప్పారు. అదేవిధంగా భద్రత స్కీం ద్వారా చనిపోయిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పోలీసు కార్యాలయ ఏవో సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేశ్ ఉన్నారు.

టీబీ నిర్మూలనకు కృషి చేయాలి

ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఎంహెచ్‌వో సిద్ధప్ప

గద్వాల టౌన్, మార్చి 24 : జిల్లాలో టీబీ నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉన్నదని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ సిద్ధప్ప అన్నారు. టీబీ దేనుపురస్కరించుకొని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శాఖ కార్యాలయంలో సోమవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ టీబీ ప్రాణాంతక వ్యాధి కాదన్నారు. ముందస్తు నివారణ చర్యలతో పూర్తిగా అరికట్టవచ్చన్నారు. వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలను ప్రభుత్వ దవాఖానల్లో ఉచితంగా నిర్వహించడమే కాకుండా మందులను కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం టీబీ వ్యాధి నివారణకు కృషి చేసిన ఆశలు, ప్రోగ్రాం అధికారులు, నోడల్ అధికారులు, ఏఎన్ఎంలకు ప్రశంసా పత్రాలను అందచేశారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ ఇందిర, ఆర్ఎంవో నృశాలి, మెడికల్ ఆఫీసర్లు, సూపర్ వైజర్లు నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ అందరి బాధ్యత

మాట్లాడుతున్న ఎంపీడీవో ఉమాదేవి

గద్వాల రూరల్, మార్చి 24 : బాలల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతని ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలలందరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరగాలని, ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలన్నారు. వేధింపుల నుంచి రక్షణకు 1098 నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో చంద్రకళ, డీసీపీవో నర్సింహులు, ఏఎస్సై వెంకటేశ్ గౌడ్, ఏపీఎం పారిజాత, సునీతమ్మ, మోహిన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులకు అన్నదానం

పెద్దమందడి, మార్చి 24 : వనపర్తి చేయూత అనాథాశ్రమం ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని చిన్నమందడి, వీరాయపల్లి, దొడగుంటపల్లిలో వయోవృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని చేయూత మాతృసేవా అనాథాశ్రమం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామాల్లో ఏ ఆధారం లేని వయోవృద్ధులకు రోజుకు రెండు పూటలా శాశ్వతంగా నిత్యన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, రాజ్ ప్రకాశ్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, వెంకటయ్య, నాగేంద్రయాదవ్, మాజీ సర్పంచ్ వరలక్ష్మి పాల్గొన్నారు.

డైనేజీలు శుభ్రం చేయించాలి

రాజోలి, మార్చి 24 : మండల కేంద్రంలో కొన్ని నెలలుగా డ్రైనేజీలు శుభ్రం చేయడంలేదని, ఇళ్ల మధ్య కంపచెట్లు పెరిగిపోయాయని సోమవారం సీపీఎం నాయకులు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.

అక్రమంగా ప్రహరీ నిర్మాణం

రాజోలి, మార్చి 24 : మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద అడిశేశ్వర స్వామి మఠం పేరుతో పంచాయతీ అనుమతి లేకుండా ప్రహరీని అక్రమంగా నిర్మిస్తున్నారని, దీంతో రాక పోకలకు ఇబ్బందులు తలెత్తుతాయని సీపీఎం నాయకుడు విజయ్‌కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆశ కార్యకర్తల అరెస్ట్ అప్రజాస్వామికం

ఎర్రవల్లి పోలీస్ స్టేషన్‌లో ఆశ కార్యకర్తలు

గోపాల్‌పేటలో అరెస్టు చేసిన ఆశవర్కర్లతో పోలీసులు

మల్దకల్, మార్చి 24 : ఆశ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మల్దకల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆశ కార్యకర్తలను ఎస్సై వెంకటేష్ సిబ్బందితో కలిసి ఎర్రవల్లి వద్ద అరెస్ట్ చేసి ఇటిక్యాల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఈ సందర్భంగా ఆశ కార్యకర్తలు మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా రూ.18వేలు జీతం, అలవెన్సులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసినంత మాత్రానా నిరసన కార్యక్రమాలు ఆగవని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో నర్సమ్మ, సుజాత, సుధారాణి, భారతి, జ్యోతి, జయమ్మ, అనిత, సుజాత, శంకరమ్మ, మేరమ్మ, వసంత తదితరులు పాల్గొన్నారు.

ఆశవర్కర్ల ముందస్తు అరెస్టు

గోపాల్‌పేట, మార్చి 24 : సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం హైదరాబాద్ బస్ ధర్నాలో పాల్గొనేందుకు వెళ్తున్న ఆశవర్కర్లను ముందస్తుగా పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, తమ డిమాండ్లను ఒప్పుకునే వరకు ఉద్యమిస్తామన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్, మార్చి 24 : మండలంలోని నాచహళ్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ వార్డుమెంబర్ తండ్రి బాలయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గ్రామానికి వెళ్లి బాలయ్య పార్థివదేహానికి సోమవారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయనతో పాటు ధర్మనాయక్, నారాయణనాయక్, చిట్యాల రాము, మనోహర్, కృష్ణనాయక్, బిచ్చనాయక్, గ్రామస్తులు పరామర్శించారు.

మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

మల్దకల్, మార్చి 24 : మహిళ రైతులకు వ్యవసాయాంత్రీకరణపై 50శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లను అందజేయడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్ తెలిపారు. బ్యాటరీ స్ప్రేయర్లు 7, రోటవేటర్లు 3, తైవాన్ స్ప్రేయర్లు 7, కట్టెకోసే మిషన్, ఎంబీ ప్లోగ్, కేజ్‌వీల్స్ 4 ఉన్నాయన్నారు. మహిళ పేరుపై భూమి ఉండి పాస్‌బుక్, ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 26వ తేదీ వరకు దరఖాస్తులు అందజేయాలన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

మల్దకల్, మార్చి 24 : మండలంలోని పెద్దపల్లిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను సోమవారం ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, ఎంపీవో రాజశేఖర్ పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ కూలీలు పనులు చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

సన్నాహక సమావేశం

వనపర్తి టౌన్, మార్చి 24 : జిల్లా కేంద్రంలోని ఎంఆర్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశాన్ని సోమవారం డీసీసీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ ఇర్షద్ అహ్మద్ నసీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలు, రాజ్యాంగ విలువలను కాపాడాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను కాలరాస్తూ ప్రజల హక్కులకు బీజేపీ భంగం కలిగిస్తున్నదని మండిపడ్డారు. సమావేశంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రవి, జిల్లా కార్యదర్శి సత్యారెడ్డి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, మహిళా అధ్యక్షురాలు శ్రీలతరెడ్డి, టౌన్ అధ్యక్షుడు చందర్, సోషల్ మీడియా కన్వీనర్ దేవన్ననాయుడు, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దేవి జాణాయక్, దివాకర్ యాదవ్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు న్యాయవాదుల విధుల బహిష్కరణ

అలంపూర్, మార్చి 24 : న్యాయవాదులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ మంగళవారం కోర్టు విధులు బహిష్కరిస్తున్నట్లు అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేశ్‌కుమార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లో సోమవారం కోర్టు విధులకు హాజరవుతున్న న్యాయవాది ఇజ్రాయిల్ హత్యకు గురికావడం దారుణమన్నారు. హత్యకు నిరసనగా సోమవారం బార్ అసోసియేషన్ సభ్యులు అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకొని న్యాయవాదుల రక్షణ కోసం చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు తీర్మానం చేసిన కాపీని జడ్జి మిథున్ తేజాకు అందజేశారు.

సమస్యలు సృష్టిస్తే చర్యలు

ధరూరు, మార్చి 24 : శాంతి భద్రతలకు విఘాతం కలిగించి సమస్యలు సృష్టిస్తే చర్యలు తప్పవని ఎస్సై శ్రీహరి హెచ్చరించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో గొడవల్లో కేసులు నమోదైన వ్యక్తుల (రౌడీషీటర్లు)కు సోమవారం స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చారు. అనవసర విషయాల్లో తలదూరుస్తే చర్యలు తప్పవని, జైలుపాలై కుటుంబాలను నాశనం చేసుకోవద్దన్నారు.

అనాథలను ఆదుకోవాలి

గద్వాల రూరల్, మార్చి 24 : తల్లిదండ్రులను కోల్పోయి నిస్సహాయులైన ముగ్గురు అనాథులను ప్రభుత్వం ఆదుకోవాలని సామాజిక విప్లవకారుడు ప్రేమ్‌కుమార్ అన్నారు. మల్దకల్ మండలంలోని చర్లగార్లపాడుకు చెందిన ముగ్గురు పిల్లల తల్లిదండ్రులు చనిపోయారని, ఆదుకొని గురుకుల పాఠశాలలో అడ్మిషన్లు ఇప్పించి విద్యా, వసతి కల్పించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

అమరచింత, మార్చి 24 : బొలెరో వాహనం ఆదుపుతప్పి రోడ్డు పక్కనే తోపుడు బండ్లపైకి దూసుకు పోవడంతో ఇద్దరికి గాయాలైన ఘటన సోమవారం పట్టణంలో చోటుచేసుకున్నది. ఆత్మకూర్ నుంచి అమరచింత మీదుగా మరికల్‌కు వెళ్తున్న బొలెరో వాహనం ఆత్మకూర్ తాసీల్దార్ కార్యాలయం సమీపంలో అదుపుతప్పి పక్క